ఇన్లాండ్ కథలు

● కొత్త రచయితలు మాత్రమే ఇన్లాండ్ కవర్‌మీద కథలు రాసి పంపాలి.

## వ్యధ

వాకిట్లో చెప్పులు విడిచిన శబ్దం వినిపించి, పడక కుర్చీలో విశ్రాంతి తీసుకుంటున్న పరంధామయ్య అలవో కగా అటు పరిశీలించి, పేపరు చదు వుకునే పనిలో నిమగ్నమై ఉన్నాడు.

అమ్మ వడ్డించిన అన్నం తింటున్న రఘుపతిని ఆ రోజు వచ్చిన ఇంటర్వ్యూ గురించి వాకబు చేశాడు పరంధా మయ్య. "ఇంటర్వ్యూ బాగానే జరిగింది నాన్న గారూ, కానీ పాతిక వేల రూపా యలు కడితేగానీ ఆ ఉద్యోగం మనకు ఖాయం కాదంటున్నారు. మరి మీ ఇష్టం" అంటూ నిర్ణయాన్ని ఆయనకే వదిలేశాడు.

పరంధామయ్య ఈ మధ్యనే రిటైర్డ్ అయిన టీచరు. ఆయనకు ఇద్దరే సంతానం. రఘుపతి, రాజీవి. తాను చదివిన డిగ్రీతో ఉద్యోగ వేటలో పడ్డాడు రఘుపతి. ఇప్పటికే ఎన్నో ఉద్యోగాలకు పట్టువదలని విక్రమార్కుడిలా తన వంతు ప్రయత్నాలు చేశాడు. కాని ఏ ఉద్యోగానికైనా డబ్బు ముట్టజెబితే గాని దక్కేట్టు లేదు. మరోవైపు రాజీవి పెళ్ళీడుకొచ్చి రిటైర్ అయిన పరం ధామయ్య గుడెలమీద కుంపటిలా తయారయ్యింది

పరంధామయ్య రిటైర్‌మెంట్ బెని ఫిట్ కింద లక్ష రూపాయలదాకా వచ్చాయి. యాభైవేల రూపాయలతో చిన్న ఇల్లు కొన్నాడు. మిగిలిన డబ్బుతో అమ్మాయి పెళ్ళి చెయ్యాలని అనుకుంటున్నాడు.

కాని ఇప్పుడు రఘుపతి ఉద్యోగం కొరకు పాతికవేలు లంచం కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థి తుల్లో ఏంచెయ్యాలో పాలుపోవడం లేదు పరంధామయ్యకు. తనకు ఇద్దరూ రెండు కళ్ళ వంటి వాళ్ళే. ఆలోచనలతో ఆయనకు నిద్రకూడా పట్టడం లేదు.

పరిపరివిధాలా ఆలోచించి పరంధా మయ్య ఓ తిరుగులేని నిర్ణయానికి వచ్చారు. ఒకవేళ కొడుకు కోసం డబ్బు ఖర్చు చేసినా రేపు తాను వున్నా లేకపోయినా వాడు చెల్లెలి గురించి పట్టించుకుని పెళ్ళి చేస్తా డన్న భరోసా. లేదు. భార్య చెప్పదు మాటలకు లొంగి పోతే చేసేదేమీ లేదు. ఉన్న డబ్బు కాస్తా అమ్మాయి కోసమే ఖర్చు చేస్తే సంఘంలో నలు గురి ఎదుట తన బరువు బాధ్య తలు తీరుతాయి. ఉద్యోగం ఉన్నా లేకపోయినా వాడి బతుకు వాడే బతుకుతాడు. దీంతో బరువుగా ఉన్న పరంధామయ్య మనస్సు ఎంతో తేలిక పడింది.

— సయ్యద్ జానిబాష



## అంతా కల్తీ

విష్ణుకు నలుగురు కూతుళ్ళు. అతను చేస్తున్న ఉపాధ్యాయ వృత్తి అతనికే సంతృప్తినిచ్చింది. ఉదయం కూతుర్ని చూడ్డానికి వచ్చిన వాళ్ళు సాయంత్రానికల్లా ఈ సంబంధం ఇష్ట మేనని చీటీ పంపించారు. ఆ కబురు విన్న విష్ణు అతని భార్యా ఎంతో సంతోష పడ్డారు.

"ఏమండి మీకోసం మీ విద్యార్థు లట వచ్చారు" అంది ఆయన భార్య. "రమ్మను" అన్నాడు విష్ణు. నలుగురు వచ్చి నిలబడ్డారు.

"ఏమిటి విషయం అంతా కట్టకట్టు కుని వచ్చారు" అన్నాడు.

"మాకు మీ వల్ల సహాయం కావాలి సార్. ఈ పరిస్థితుల్లో మీకు డబ్బు చాలా అవసరం. ఇదిగో ఇది తీసుకొని మేము పరీక్ష పాసయ్యేట్టు చూడండి. ఫస్ట్ క్లాస్ వస్తే మరింత ఇస్తాం" డబ్బు టీపాయ్ మీద పెట్టి వచ్చిన నలుగురు వెళ్ళిపోయారు.

సంవత్సరాలు గడిచాయి. విష్ణు నలు గురు కూతుళ్ళ పెళ్ళిళ్ళు చేశాడు. ఒక రోజు పక్కనే ఉన్న గ్రామంకు బయలుదేరాడు నెయ్యి తీసుకురావ డానికని. దారి మధ్యలో చాతిలో నొప్పి వచ్చి కింద పడిపోయాడు. రెండు చేతు లతో చాతి పట్టుకుని విలవిలలాడాడు. అప్పుడే అదే దారిగుండా వస్తున్న విష్ణు మాజీ విద్యార్థి మాస్టారిని ఒళ్ళో పడు కోబెట్టుకుని "ఏమైంది సార్? చాతిలో నొప్పి వస్తుందా?" అని అడిగాడు. "అవునురా చాతి నొప్పి మాత్ర పేరు చెబుతాను ఈ చిట్టీ మీద రాయి" అని పెన్ను చిన్న చిట్టి అందించాడు విష్ణు. "సార్ నాకు రాయడం రాదు. మీరిచ్చిన ప్రోత్సాహంతోనే పరీక్షలు రాసి డబ్బు పెట్టి పాసయినట్టుగా సర్టి ఫికెట్ కొనుక్కొన్నాను. చదువు ఒక్క ముక్కా రాదు. మీరు చెప్పిన మాత్ర పేరు తెలుగులో కూడా రాయలేను సార్" అని చెప్పాడు విద్యార్థి.

అదివిష్ణు తలబాదుకొని మళ్ళీ రెండు చేతులతో చాతీ పట్టుకుని విలవిలా కొట్టుకుంటూ నేలమీద తలవాల్చాడు.

— గడపస్వామి